క్లుప్తంగా

సత్యదేవుని వ్రతాలు



ఆలయంలో వ్రతాలు జరుపుకుంటున్న భక్తులు

లింగపాలెం: రెండో అన్నవరంగా ప్రసిద్ధిగాంచిన రంగాపురంలోని శ్రీసత్యన్నారాయణస్వామి ఆలయానికి కార్తీక మాసం ఏకాదశి సందర్భంగా గురువారం భక్తులు పోటెత్తారు. ఆలయంలో ఈ ఒక్కరోజే 277 జంటలు సత్యనారాయణ స్వామి వ్రతాలు జరుపుకున్నారు. ద్వారకాతిరుమల ఈవో వి.త్రినాధరావు, ఏఈఓ నటరాజు వారి ఆధ్వర్యంలో రంగాపురం ఆలయ ప్రధాన గుమస్తా శేట్టిపల్లి గోపి పర్యవేక్షణలో, అర్చకులు శేషాచార్యులు భక్తులచే వ్రతాలు చేయించారు.

'మద్ది'లో ముగిసిన సప్తాహాలు

జంగారెడ్డిగూడెం రూరల్: కార్తీక మాస మహోత్సవాల్లో భాగంగా గురవాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయస్వామి క్షేత్రంలో నిర్వహిస్తున్న సప్తాహ మహోత్సవాలు గురువారంతో ముగిశాయి. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో వేద మంత్రాలతో మహా పూర్ణాహుతి హోమాన్ని నిర్వహించారు. స్వామి వారి ఆలయ మండపంపై భజన పాలీలకు స్వామివారి శేషవస్త్రాలతో సత్కరించి వేదపండితులచే వేద ఆశీర్వచనాలు అందజేశారు. భక్తులు ఆలయ ప్రాంగణంలో హనుమాన్ చాలీసా పారాయణం పఠించారు.

సారా తయారీపై ఉక్కుపాదం మోపాలి



తలారికి పూల బొకేను అందిస్తున్న కుమరేశ్వరం

ద్వారకాతిరుమల: గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావును ఏలూరు జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ ఆర్ఎస్ కుమరేశ్వరం గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతపురం జిల్లా నుంచి ఇటీవల బదిలీపై ఏలూరు జిల్లాకు వచ్చిన ఆయన తొలిసారి ఎమ్మెల్యేను దేవరపల్లిలోని ఆయన క్యాంపు కార్యాలయం వద్ద కలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే తలారికి ఆయన దుశ్శాలువాను కప్పి, పూల బొకేను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సారా తయారీ, మద్యం అక్రమ తరలింపులపై ఉక్కుపాదం మోపాలని సూచించారు.

వైఎస్సార్ బీమా సొమ్ము అందజేత



ముత్యాలరావుకు తక్షణ సాయం బీమా సొమ్ము అందజేస్తున్న ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు

కొయ్యలగూడెం: దిప్పకాయలపాడు గ్రామంలో గంటా ముత్యాలరావు కుటుంబానికి వైఎస్సార్ బీమా సొమ్ము గురువారం ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు అందజేశారు. ముత్యాలరావు భార్య జయలక్ష్మి ఇటీవల మరణించడంతో తక్షణ ఖర్చుల నిమిత్తం రూ.10 వేలు అందజేయగా మరో రూ.90 వేలు త్వరలోనే అందజేయడం జరుగుతుందని సర్పంచ్ సున్నం శాంతకుమారి తెలిపారు. వైఎస్సార్‌సీపీ నాయకులు గిద్దె సూర్యచంద్రం, నూనె నాగు, ఎస్కే నాగూర్, వెల్ఫేర్ అసిస్టెంట్ లక్ష్మి, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాలను నివారిద్దాం

చింతలపూడి: రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారులు సహకరించాలని సీఐ ఎంవీఎస్ మల్లేశ్వరరావు పిలుపునిచ్చారు. చింతలపూడి పట్టణంలో గురువారం విద్యార్థులతో హెల్మెట్‌పై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. పట్టణంలో ర్యాలీ నిర్వహించి బోసుబొమ్మ సెంటర్‌లో మానవహారంగా ఏర్పడి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సీఐ మల్లేశ్వరరావు మాట్లాడుతూ ప్రజలు భద్రతా ప్రమాణాలు పాటించి వాహనాలను నడపాలని కోరారు. ఎస్సై కె ప్రసాద్, సురేష్, మధు పాల్గొన్నారు.

కుల గణన శిక్షణ తరగతులు

జంగారెడ్డిగూడెం రూరల్: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో కుల గణన, వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహణ కార్యక్రమంపై శిక్షణ తరగతులు నిర్వహించారు. డీఎల్‌డీవో ఎం.రాజు, ఎంపీడీవో కె.విజయ్‌ప్రసాద్, తహసీల్దార్ స్లీవజోజి కుల గణనపై అవగాహన కల్పించారు. సీడీపీవో బ్యూలా, మండల విద్యాశాఖాధికారి రాములు పాల్గొన్నారు.

పోలవరం రూరల్: కుల గణన సర్వేపై పూర్తి అవగాహన పెంచుకుని సర్వేచేయాలని ఎంపీడీవో జి.శ్రీను సిబ్బందిని ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఆమె తహసీల్దార్ బి.సుమతితో కలిసి కులగణన సర్వేచేసే సిబ్బందితో గురువారం సమావేశం నిర్వహించారు.

ఆలయాల విశిష్టతను కాపాడుదాం

కామవరపుకోట: పురాతన ఆలయాల విశిష్టతను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని శ్రీ వీరభద్ర స్వామి ఆలయ అభివృద్ధి అధికారిణి తెలగంశెట్టి లక్ష్మి కోరారు. మండలంలోని కామవరపుకోట వీరభద్ర స్వామి, సీతారామచంద్రస్వామి, తడికలపూడి గంగేశ్వర స్వామి, రావికంపాడు సీతారామ ఆలయ ఈవోగా గురువారం ఆమె నూతనంగా బాధ్యతలు చేపట్టారు.

పేదల జీవితాల్లో సంక్షేమ కాంతులు

బుట్టాయగూడెం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పేదలు ఆర్థికాభివృద్ధి చెందుతున్నారని, దీంతో వారి జీవితాల్లో సంక్షేమ కాంతులు వెల్లివిరుస్తున్నాయని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. జీలుగుమిల్లి మండలం స్వర్ణవారిగూడెంలో గురువారం నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్ నాలుగున్నర ఏళ్లలో అమలు చేసిన సంక్షేమం, అభివృద్ధి పథకాల వివరాలను బాలరాజు వివరించారు. దేశ చరిత్రలోనే ఏ నాయకుడూ నేరుగా సంక్షేమ లబ్ధిని ప్రజల ఖాతాల్లో జమ చేయలేదని అన్నారు. పారదర్శకంగా పథకాలను అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు. సీఎం వైఎస్ జగన్ ఉన్నారనే ధైర్యంతో పేదలు సంతోషంగా జీవిస్తున్నారని చెప్పారు. జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు, పచ్చమీడియా విషం కక్కుతుందని ఆరోపించారు. జగనన్న పేదలను పట్టించుకోకుండా వదిలిస్తే వారి జీవితాల్లో వెలుగులు నింపిన వ్యక్తి జగనన్న అని అన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగిస్తున్న జగనన్నకు అండగా నిలవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కోర్సా పోచమ్మ, జెడ్పీటీసీ మల్లం వసంతరావు, పార్టీ మండల కన్వీనర్ చందా ప్రసాద్, వైస్ ఎంపీపీలు సోమగాని శ్రీనివాసరావు, ఎంపీటీసీలు మొడియం వెంకటలక్ష్మి, సున్నం సురేష్, సర్పంచ్ కోర్సా వెంకటలక్ష్మి, సొసైటీ అధ్యక్షుడు బోదా శ్రీనివాసరెడ్డి, నాయకులు గూడవల్లి శ్రీనివాసరావు, బూరుగు ప్రేమ్‌కుమార్, చిట్టిబొమ్మ శ్రీనివాసరావు, కొటారి రాఘవులు, కక్కిరాల రాము, తదితరులు పాల్గొన్నారు.

బుట్టాయగూడెంలో వై ఏపీ నీడ్స్ జగన్..

బుట్టాయగూడెం: వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం గురువారం బుట్టాయగూడెంలో జరిగింది. ఈ సందర్భంగా సచివాలయ పరిధిలో అమలు చేసిన సంక్షేమ పథకాల వివరాల డిస్‌ప్లే బోర్డును ప్రారంభించారు. అలాగే పార్టీ జెండాను ఎగుర వేసి జగన్ నినాదాలు చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ అల్లూరి రత్నాజీరావు, సర్పంచ్ తెల్లం వెంకాయమ్మ, జెడ్పీటీసీ మొడియం రామతులసి, వైస్ ఎంపీపీ గగ్గులోతు మోహన్‌రావు, సొసైటీ అధ్యక్షుడు ఆరేటి సత్యనారాయణ, సర్పంచ్‌లు మడకం రామలక్ష్మి, తెల్లం వెంకటలక్ష్మి, ఎంపీటీసీ తెల్లం రమణ తదితరులు పాల్గొన్నారు.



బుట్టాయగూడెం: జీలుగుమిల్లి మండలం స్వర్ణవారిగూడెంలో ప్రభుత్వ పథకాల డిస్‌ప్లే బోర్డును ప్రారంభిస్తున్న పోలవరం ఎమ్మెల్యే బాలరాజు



కామవరపుకోట: వీరిశెట్టిగూడెంలో సంక్షేమ పథకాల బ్రోచర్‌ను గ్రామస్తులకు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు

సంక్షేమానికి చిరునామా వైఎస్ జగన్

జంగారెడ్డిగూడెం: సంక్షేమానికి చిరునామా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే వీఆర్ ఎలీజా అన్నారు. పట్టణంలోని 1వ సచివాలయం పరిధిలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వీఆర్ ఎలీజా మాట్లాడుతూ అందరికీ మంచి జరగాలి, ప్రతి కుటుంబంలోనూ సంతోషం ఉండాలి అనే లక్ష్యంగా సీఎం జగన్ పాలన కొనసాగించారన్నారు. అభివృద్ధి ఎంత ముఖ్యమో, సంక్షేమం అంతే ముఖ్యం అని నాలుగున్నరేళ్లలో ప్రజల కోసం అనేక కార్యక్రమాలు నిర్వహించారన్నారు. సీఎం వైఎస్ జగన్ పాలనలో సాంఘిక భద్రత, సామాజిక న్యాయం, మహిళా సాధికారిత కోసం కృషిచేశారన్నారు. పారదర్శకంగా సంక్షేమ పథకాలను అందించిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో పెత్తందార్ల ప్రభుత్వాన్ని కాకుండా పేదల ప్రభుత్వాన్ని గెలిపించండి అని ఎమ్మెల్యే ఎలీజా కోరారు. చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి, వైస్ చైర్మన్లు ముప్పిడి అంజి, కంచర్ల వాసవీరత్నం, పట్టణ కమిటీ అధ్యక్షుడు చిటికెల అచ్చిరాజు, ఉభయగోదావరి జిల్లాల బూత్ కమిటీ కోఆర్డినేటర్ బీవీఆర్ చౌదరి, జిల్లా యూత్ అధ్యక్షుడు పడమటి గిరిబాబు గౌడ్, కౌన్సిలర్ పెసరగంటి గంగ, ఏఎంసీ వైస్ చైర్మన్ తాతకుంట్ల రవికుమార్, బత్తిన చిన్న, పెప్సీ శ్రీను, హఫీస్, కాసర సోమిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



జంగారెడ్డిగూడెం: పట్టణంలోని 1వ సచివాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతున్న చింతలపూడి ఎమ్మెల్యే వీఆర్ ఎలీజా

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

చింతలపూడి: అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందించిందని ఎంపీపీ డా.బి రాంబాబు నాయక్ అన్నారు. మండలంలోని రేచర్ల సచివాలయంలో సర్పంచ్ కె శివరామకృష్ణ అధ్యక్షతన గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు అనేక పథకాలు ప్రవేశపెట్టి వారి అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. గత నాలుగున్నర ఏళ్లగా ఈ గ్రామానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా రూ.31.70 కోట్ల లబ్ధి చేకూరినట్లు చెప్పారు. తొలుత పార్టీ జెండాను ఆవిష్కరించి సంక్షేమ పథకాల డిస్‌ప్లేను ప్రారంభించారు. కార్యక్రమంలో మండల సచివాలయాల కన్వీనర్ త్సల్లాబత్తుల శ్రీనివాసరావు, ఈటపీఆర్డీ విక్టర్ బాబు, పెనుగొండ శివరామకృష్ణ, జి.వెంకట ముత్యాలరావు, జయపాల్ సింగ్, కాన్వెంట్ రాజు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే సంక్షేమ లబ్ధి

లింగపాలెం: సంక్షేమ పథకాలు పారదర్శకంగా కొనసాగాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రావాలని వైస్ ఎంపీపీ మట్టా సురేష్ అన్నారు. కె.గోకవరం గ్రామంలో గురువారం గ్రామ సచివాలయ కన్వీనర్ మండలపు నరశింహారావు ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో సంక్షేమ పథకాల లబ్ధి వివరాలను తెలియజేసే బోర్డును ఆవిష్కరించారు. పార్టీ జెండాను ఎగురవేశారు. మాజీ ఏఎంసీ చైర్మన్ మండలపు సాయిబాబు, మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్యనేత ముసునూరి వెంకటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ నాయకులు కె.రఘు, తాడేపల్లి శాంతరావు, డి.రవీంద్ర, కె రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వీరిశెట్టిగూడెంలో...

కామవరపుకోట: వీరిశెట్టిగూడెం గ్రామంలో గురువారం ఆంధ్రాకు జగన్ ఎందుకు కావాలంటే.. కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మిడత రమేష్‌బాబు, ఎంపీపీ మేడవరపు విజయలక్ష్మి, జెడ్పీటీసీ రమేష్, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పార్టీ జెండాను ఎగరవేసి, గ్రామ సచివాలయంలో సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. అనంతరం ఇంటింటి ప్రచారం నిర్వహించి సంక్షేమ పథకాల బుక్‌లెట్లు పంపిణీ చేశారు. సర్పంచ్ దేవరపల్లి రామ్మోహన్ రావు, జిల్లా ఎస్సీ ఎస్టీ కేసుల విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ మెంబర్ గుర్రాల రవికుమార్, ఎంపీటీసీ బొప్పన చైతన్యకుమార్, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

బండివారిగూడెంలో...

టి.నరసాపురం: ప్రజల అవసరాలకు అనుగుణంగా మేనిఫెస్టోను తయారు చేసి అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదే అని జెడ్పీటీసీ సామంతపూడి బాల సూర్యనారాయణ రాజు అన్నారు. బండివారిగూడెంలో వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమాన్ని గురువారం సాయంత్రం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మాట్లాడుతూ గతంలో చంద్రబాబు హామీలు ఇచ్చి అధికారం చేజిక్కించుకుని రైతులకు మొండి చేయి చూపించాడని, డ్వాక్రా మహిళలను నిండా ముంచాడని, నిరుద్యోగులకు భృతి ఇస్తానని మోసం చేశాడని, యువతకు ఇంటికో ఉద్యోగాన్ని ఇస్తానని మాట తప్పాడని వివరించారు. రాష్ట్రం తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నా ప్రతి సంక్షేమ పథకాన్ని నేరుగా లబ్ధిదారులకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్నారని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో రాజన్న బిడ్డ జగనన్నను మళ్లీ గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దాసరి నాగు, ఎం.లక్ష్మణరావు, గుర్రం నాగేశ్వరరావు, సాధు గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

పోలవరం రూరల్: చేగొండిపల్లి గ్రామంలో గురువారం ఆంధ్రాకు జగన్ ఎందుకు కావాలంటే.. కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ జెండాను ఆ పార్టీ మండల కన్వీనర్ బుగ్గా మురళీకృష్ణ ఆవిష్కరించారు. అలాగే సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు ఆవిష్కరించారు. అనంతరం గ్రామాల్లో సంక్షేమ పథకాలపై ఇంటింటికి తిరిగి వివరించారు. ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి, సర్పంచ్ జారం సీతారామలక్ష్మి, ఏఎంసీ డైరెక్టర్ షేక్ ఫాతిమున్నీసా, సచివాలయ కన్వీనర్ మాదేపల్లి సాయి, పార్టీ నాయకులు మిడియం కన్నపరాజు, చోడే గణేష, బషీరున్నీసా, దేవిశెట్టి రమేష్, కొవ్వాసు శ్రీరాములు, ఈర్నాల జాన్‌బాబు, ఎస్కే చాన్ తదితరులు పాల్గొన్నారు.



బుట్టాయగూడెం: ప్రభుత్వ పథకాల డిస్‌ప్లే బోర్డును ప్రారంభించిన ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నేతలు



చింతలపూడి: రేచర్లలో సంక్షేమ పథకాల డిస్‌ప్లేను ఆవిష్కరిస్తున్న దృశ్యం



టి.నరసాపురం: బండివారిగూడెంలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ సామంతపూడి బాల సూర్యనారాయణరాజు



పోలవరం రూరల్: చేగొండిపల్లిలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న దృశ్యం

కె.గోకవరంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

లింగపాలెం: రైతుల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా అన్నారు. గురువారం లింగపాలెం మండలంలోని కె గోకవరం సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎలీజా మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని ఆఖరి ధాన్యం గింజను సైతం ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ మండలపు సాయిబాబు, వైస్ ఎంపీపీ మట్టా సురేష్, ఎంపీటీసీ సీహెచ్ శివాజీ, మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్యనేత ముసునూరి వెంకటేశ్వరరావు, సొసైటీ చైర్మన్ పండూరి వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు మండలపు నరిశింహరావు, కె రఘు, రావి కొండయ్య, సర్పంచ్‌లు టి శాంతరావు, డి రవీంద్ర, మండల వ్యవసాయాధికారి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ మండల శాఖ కార్యవర్గం ఎన్నిక

కామవరపుకోట: యూటీఎఫ్ మండల కార్యవర్గాన్ని గురువారం కామవరపుకోటలో నిర్వహించిన వార్షిక సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు, జిల్లా కార్యదర్శులు నంబూరు రాంబాబు, జి.దేవానంద్ తెలిపారు. మండల గౌరవ అధ్యక్షుడిగా వీఎస్ఆర్ఎస్ ఆచార్యులు, అధ్యక్షుడిగా నల్లమోతుల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా ఎ.భూషణరాజు, కోశాధికారిగా టీడీ అబ్రహం, సభ్యులుగా మల్లారాజా, ఎంవీవీ కనకదుర్గ ఎన్నికైనట్లు తెలిపారు.

రాష్ట్రంలో జనం మెచ్చిన పాలన



బుట్టాయగూడెం: జీలుగుమిల్లి మండలం టి.గంగన్నగూడెంలో సంక్షేమ పథకాల బుక్‌లెట్ పంపిణీ చేస్తున్న పోలవరం ఎమ్మెల్యే బాలరాజు



జంగారెడ్డిగూడెం: గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో సంక్షేమ లబ్ధి వివరిస్తున్న చింతలపూడి ఎమ్మెల్యే వీఆర్ ఎలీజా

బుట్టాయగూడెం(జీలుగుమిల్లి): ప్రజలు మెచ్చిన పాలన వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. జీలుగుమిల్లి మండలంలోని టి.గంగన్నగూడెం, దిబ్బగూడెం, దాదా నగరంలో గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలరాజు ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అలాగే ప్రభుత్వ పథకాలకు సంబంధించిన బుక్‌లెట్లు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి చేకూరుతుందని అన్నారు. అమ్మ ఒడి, విద్యా దీవెన, వసతి దీవెన వంటి అనేక పథకాల అమలుతో రాష్ట్రానికి దేశంలోనే మంచి గుర్తింపు వచ్చిందన్నారు. వివిధ దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారిని కూడా ఆర్థికంగా ఆదుకుంటున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గ్రామాల్లో సమస్యలు పరిష్కారం అవుతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోర్సా పోచమ్మ, జెడ్పీటీసీ మల్లం వసంతరావు, పార్టీ మండల కన్వీనర్ చందా ప్రసాద్, వైస్ ఎంపీపీలు సోమగాని శ్రీనివాసరావు, ఎంపీటీసీలు మొడియం వెంకటలక్ష్మి, సున్నం సురేష్, సర్పంచ్ కోర్సా వెంకటలక్ష్మి, సొసైటీ అధ్యక్షుడు బోదా శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేను విన్నా, నేను ఉన్నా..
అనే మాటను నిజం చేసిన జగన్

జంగారెడ్డిగూడెం: నేను విన్నా, నేను ఉన్నా అనే మాటను నిజం చేస్తూ సంక్షేమం, అభివృద్ధి అంటే ఏమిటో ప్రపంచానికి చాటిన వ్యక్తిగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలుస్తారని ఎమ్మెల్యే వీఆర్ ఎలీజా అన్నారు. జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీ 7వ సచివాలయం పరిధిలోని 20వ వార్డులో గురువారం గడపగడపకు మన ప్రభుత్వం 206వ రోజు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలో ఉండగా, ప్రజాప్రతినిధులుగా తాము ప్రజల ముందుగా ధైర్యంగా వెళ్లగలుగుతున్నామంటే అది జగన్ అందించిన మంచి పరిపాలనే కారణమన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుతూనే వారికి ఏమీ అవసరమో వాటిని తెలుసుకుంటూ అమలు చేస్తున్నారని అన్నారు. మునుపెన్నడూ చూడని పాలనను సీఎం జగన్‌మోహన్ రెడ్డి అందిస్తున్నారని కొనియాడారు. ఇదే ఆదరణ, ఆశీస్సులతో రాబోయే 2024 ఎన్నికల్లో తిరిగి వైఎస్సార్ సీపీ అధికార పీఠం దక్కించుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. వైస్ చైర్మన్‌లు ముప్పిడి అంజి, కంచర్ల వాసవీరత్నం, వైఎస్సార్ సీపీ పట్టణ, మండల కమిటీ అధ్యక్షులు చిటికెల అచ్చిరాజు, వామిశెట్టి హరిబాబు, బత్తిన చిన్న, కౌన్సిలర్‌లు, మండల సచివాల కన్వీనర్ గురజాల పార్థసారథి, గంజి వినోద్, వెంప ఐజక్, సత్యనారాయణ, కాటం ప్రసాద్ పాల్గొన్నారు.

ఆధారాలను వీఆర్వోకు అందించండి

టి.నరసాపురం: గత ప్రభుత్వ హయాంలో జరిగిన లోపాలను సరిదిద్ది నష్టపోయిన నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేస్తామని జెడ్పీటీసీ సామంతపూడి బాల సూర్యనారాయణ రాజు అన్నారు. మండలంలోని కేతవరంలో గురువారం జరిగిన రెవెన్యూ గ్రామసదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో భూ పంపిణీలో నిజమైన లబ్ధిదారులు నష్టపోయారని గుర్తుచేశారు. అప్పట్లో జరిగిన లోపాలన్నింటిని సవరించి న్యాయం చేస్తామన్నారు. లబ్ధిదారుల వద్ద ఉన్న ఆధారాలను వీఆర్వోకు అందించాలని సూచించారు. మరోసారి పారదర్శకంగా సర్వే నిర్వహించి పోలవరం ఎమ్మెల్యే సమక్షంలో గ్రామ సభ నిర్వహించి లబ్ధిదారులకు న్యాయం చేస్తామన్నారు. భూస్వాముల చేతుల్లో ఉన్న ప్రభుత్వ భూమిని సైతం స్వాధీన పరుచుకుని పేదలకు పంపిణీ చేస్తామన్నారు. తహసిల్దార్ జేవీ సుబ్బారావు మాట్లాడుతూ మీ సమస్యలను, మీ ఆధారాలను రెవెన్యూ సిబ్బందికి అందించాలని, అందరికీ న్యాయం జరిగేలా కృషిచేస్తామన్నారు. ఈ రెవెన్యూ సదస్సులో సర్పంచ్ తడికలపూడి శివమాధవి కిషోర్, వంటిపల్లి సుబ్రహ్మణ్యం, వెలిది నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

విర్డ్‌లో మంగళ, గురువారాల్లో ప్రత్యేక వైద్య శిబిరం

ద్వారకాతిరుమల: స్థానిక విర్డ్ ఆస్పత్రిలో ప్రతి మంగళ, గురువారాలలో చెవి, ముక్కు, గొంతు సంబంధిత సమస్యలతో బాధపడేవారికి వైద్య సేవలను అందిస్తున్నట్టు ఆస్పత్రి ట్రస్ట్ ఛైర్మన్ ఎస్వీ సుధాకరరావు తెలిపారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ కిషన్‌బాబా ఆయా రోజుల్లో రోగులకు ఆస్పత్రిలో అందుబాటులో ఉంటారని చెప్పారు. అతి తక్కువ రుసుముతో ఈ సేవలను అందిస్తున్నామని, అవసరమైన వారు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

శ్రీనివాసపురంలో అభివృద్ధి పనుల ప్రారంభం

జంగారెడ్డిగూడెం రూరల్: శ్రీనివాసపురంలో జలజీవన్ మిషన్ పథకంలో రూ: 45.61 లక్షల నిధులతో నిర్మించిన మంచినీటి వాటర్ ట్యాంకును చింతలపూడి ఎమ్మెల్యే వీఆర్ ఎలీజా ప్రారంభించారు. అలాగే జెడ్పీ నిధులతో నిర్మించిన 5 సీసీ రోడ్లను ఎమ్మెల్యేతో కలిసి జెడ్పీ చైర్‌పర్సన్ గంటా పద్మశ్రీ ప్రారంభించారు. అనంతరం జగనన్న కాలనీలో గృహ ప్రవేశాల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎలీజా మాట్లాడుతూ కోట్ల రూపాయల నిధులు కేటాయించి గ్రామాల్లో మంచినీటి ట్యాంకులు, తాగునీటి కుళాయిలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. జెడ్పీ చైర్‌పర్సన్ గంటా పద్మశ్రీ మాట్లాడుతూ జంగారెడ్డిగూడెం మండలానికి రహదారుల నిర్మాణానికి జెడ్పీ నిధుల నుంచి రూ.40 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. టీటీడీ బోర్డు సభ్యుడు మేకా శేషుబాబు మాట్లాడుతూ తాగు నీటి అందించాలనే ఉద్దేశంతో జలజీవన్ మిషన్‌లో భాగంగా రూ.కోటి 67 లక్షలతో 9 గ్రామాలకు సురక్షితమైన తాగునీటి అందించే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి, సర్పంచ్ యడ్లపల్లి రాధిక, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు వామిశెట్టి హరిబాబు, ఉప సర్పంచ్ పోల్నాటి శ్రీనివాసరావు, ఎంపీటీసీ జుజ్జవరపు తాతారావు, వైస్ ఎంపీపీ నరెడ్ల బుచ్చిబాబు, పడమటి గిరిబాబు, తదితరులు పాల్గొన్నారు.



వాటర్ ట్యాంక్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే ఎలీజా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

టి.నరసాపురం: విద్యుత్ మరమ్మతు పనులు, చెట్ల కొమ్మలు తొలగింపు నేపథ్యంలో శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీఈపీడీసీఎల్ ఈఈ రాధాకృష్ణ తెలిపారు. వెలగపాడు విద్యుత్ ఉపకేంద్రం పరిధిలోని వెలగపాడు, వీరభద్రవరం, గ్రామాలకు, వ్యవసాయ వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని, ప్రజలు సహకరించాలని కోరారు.

జగనన్నకే పట్టం కట్టాలని..



మాజీ ఎంపీపీ మట్టా సత్తిపండుకు అభినందన కార్యక్రమం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

కొయ్యలగూడెం: మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని చూడాలనే కోరిక అమెరికాలోని ప్రవాస ఆంధ్రులకు సైతం బలంగా ఉందని మాజీ ఎంపీపీ మట్టా సత్తిపండు పేర్కొన్నారు. గురువారం కొయ్యలగూడెంలోని ఆయన నివాసంలో సత్తిపండుకు స్వదేశాగమన అభినందన కార్యక్రమం పార్టీ శ్రేణులు నిర్వహించారు. సుమారు రెండు నెలల పాటు అమెరికాలోని పలు నగరాలలో పర్యటించిన సందర్భంగా ప్రవాస జీవితం గడుపుతున్న సుమారు ఎనిమిది లక్షల మంది ఆంధ్రప్రదేశ్ ప్రజలలో 80 శాతానికి పైగా జగనన్నకు పట్టం కట్టాలనే ఆత్రుత కనబడుతోందని అన్నారు. ప్రవాస ఆంధ్రులు నిర్వహిస్తున్న సెమినార్లలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ విధానం గురించి తరచూ చర్చించుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. కొయ్యలగూడెం మండల అభివృద్ధిలో ఎన్నారైల పాత్ర ఉండేలా కార్పొరేట్ సంస్థల అసోసియేషన్ నాయకులను అభ్యర్థించడం జరిగిందని, స్వచ్ఛంద సంస్థల సహకారంతో వారు కార్యక్రమాలు నిర్వహించడానికి సుముఖత వ్యక్తం చేశారన్నారు. చొప్పవరపు విష్ణు, రొక్కాల నాగరాజు, పంది ప్రభుదాసు, సబ్బు యాదవ్, బూసి త్రిమూర్తులు, చిరంజీవి, పల్లి మారుతి, పాండు తదితరులు పాల్గొన్నారు.